పత్రికా ప్రకటన - 1 ఒంగోలు

తేదిః 08.07.2020

రైతుల అభివృద్ధి కోసం దేశంలో ఎవరూ చేయలేనన్ని సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అమలుచేస్తున్నారని రాష్ట్ర విద్యుత్, అటవి, శాస్త్రసాంకేతిక, పర్యావరణ శాఖల మంత్రి శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి చెప్పారు.

వై.ఎస్.ఆర్. రైతు దినోత్సవాన్ని బుధవారం కొత్తపట్నం మండలం అల్లూరు గ్రామంలో వ్యవసాయ శాఖ నిర్వహించింది. ముందుగా రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి పరిశీలించి రైతులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రైతులతోను ఆయన మాట్లాడారు. కొత్తపట్నం మండలానికి మంజూరైన 104 అంబులెన్స్ వాహనాన్ని ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అల్లూరు గ్రామం కూడలి వద్ద దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి, మాజి ఎం.పి. మాగుంట సుబ్బరామి రెడ్డి విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి వెలిగించి రైతు దినోత్సవాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు రైతులకు మంత్రి అందజేశారు.

అధిక పెట్టుబడులతో పంట సాగుచేసి గిట్టుబాటు ధరలేక నష్టపోతున్న రైతులకోసం పంట స్థిరీకరణ నిధి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి చెప్పారు. ఏ రాష్ట్రంలోను ఏ ముఖ్యమంత్రి చేయలేనన్ని సంక్షేమ కార్యక్రమాలు దివంగత సి.ఎమ్. వై.ఎస్.ఆర్. చేపట్టారని ఆయన గుర్తుచేశారు. రైతు బాంధవుడిగా వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన తెలిపారు. జిల్లాలోని రైతులకోసం పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్, మల్లవరం ప్రాజెక్ట్, రామతీర్థం రిజర్వాయర్, ఉలిచి చెక్‌డ్యామ్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని ఆయన వివరించారు. ఆయన తనయుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి రైతులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఆయన తెలిపారు. రైతు భరోసాతో పెట్టుబడి నిధి, ఉచిత బీమా, పంటల స్థిరీకరణ నిధితో పాటు పంటల ఉత్పత్తిని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం అభినందనీయమన్నారు. రైతు భరోసా కేంద్రాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి రైతులకు విశేష సేవలందిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజలకు పారదర్శక పాలన అందించడంలో తమదైన ముద్ర వేసుకున్నారని ఆయన వివరించారు.

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి విశేష కృషి చేసిన ముఖ్యమంత్రిగా దివంగత నాయకులు వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. రైతు బాంధవుడిగా ముద్రవేసుకున్న వై.ఎస్.ఆర్. జయంతి వేడుకలు అన్ని గ్రామాల్లో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఆయన అడుగుజాడల్లోను జగన్‌మోహన్ రెడ్డి నడుస్తూ రైతులకు మేలు చేయాలని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన కితాబిచ్చారు. రాష్ట్రంలో నదుల అనుసంధానంతో రైతుల అభ్యున్నతికి బాటలు వేస్తున్నారని ఆయన చెప్పారు.

::2::

రైతుల గడపవద్దకే సేవలందించడానికి రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ శ్రీ పోల భాస్కర్ చెప్పారు. రైతే రాజు అనే నినాదంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. వ్యవసాయంలో పెట్టుబడి కింద రూ. 13,500 ఆర్థిక సహాయం అందించడంతో పాటు సున్నా వడ్డీకే రుణాలు, ఉచిత బీమా కల్పించడం అభినందనీయమన్నారు. రైతులకు మేలు జరిగేలా 12 నియోజకవర్గాల్లో సమగ్ర భూసార పరీక్షల ల్యాబ్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు పంపిణితో పాటు పంటల యాజమాన్య పద్ధతులపై నిరంతరం రైతులకు సూచనలు ఇచ్చే వ్యవస్థ అందుబాటులోకి తెచ్చిందన్నారు.

<u>రైతుః</u>

బుల్లా సుధాకర్ మాట్లాడుతూ కొత్తపట్నం మండలంలో 2,800 ఎకరాల్లో 2018లో శనగ, వేరుశనగ పంటలు వేసి కరవుతో నష్టపోయాం. ఒక ఎకరాకు రూ. 350 చొప్పున 350 మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించాము. 2020-మార్చి వరకు ఎదురుచూశామని నిరాశతో వున్న రైతులకు బీమా వర్తింపచేయడం ఆనందం కలిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నత సంకల్పంతో రైతు భరోసా కేంద్రాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వ సేవలు గ్రామ స్థాయిలో అందుబాటులోకి రావడం రైతులంతా సుభిక్షంగా ఉన్నారని వివరించారు.

రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం రైతులకు మేలు కలిగిందని ఆక్వా రైతు శాంతారావు చెప్పారు. గతంలో ఆక్వా రైతు విద్యుత్ బిల్లులు చెల్లించలేక అవస్థలు పడుతుంటే మా భాదలు గుర్తించి విద్యుత్ బిల్లుల ధర తగ్గించారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నిర్ణయాలతో మేము, మా కుటుంబాలు క్షేమంగా వున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో జె.సి. జె. వెంకట మురళి, వ్యవసాయ శాఖ జె.డి. శ్రీరామమూర్తి, ఎ.పి.ఎమ్.ఐ.పి. పి.డి. రవీంద్ర బాబు, ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, ఎ.ఎమ్.సి. ఛైర్మన్ కటారి చంద్రరావు, బసిరెడ్డి, వి.ఆర్.సి. రెడ్డి, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

(సహాయ సంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖ ఒంగోలు వారిచే జారీచేయడమైనది.)

పత్రికా ప్రకటన - 2 ఒంగోలు

తేదిః 08.07.2020

పేద, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రజల మనస్సుల్లో చోటు దక్కించుకున్నారని రాష్ట్ర విద్యుత్, అటవి, శాస్త్రసాంకేతిక, పర్యావరణ శాఖల మంత్రి శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 71వ జయంతి వేడుకలు బుధవారం స్థానిక చర్చి సెంటర్లో ఘనంగా జరిగాయి. రాజశేఖర రెడ్డి విగ్రహానికి మంత్రి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ పోల భాస్కర్, జె.సి. జె. వెంకట మురళి, మాజి మంత్రి శిద్దా రాఘవరావు, ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, మాజి శాసన సభ్యులు శ్రీ పాలపర్తి డేవిడ్ రాజులు పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. అందులో భాగంగా మంత్రి, ఎమ్.పి., జిల్లా కలెక్టర్ కలిసి కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.

దివంగత వై.ఎస్. రాజశేఖర రెడ్డి లేని లోటు ఎవరూ తీర్చలేరని మంత్రి తెలిపారు. పేదల పక్షపాతిగా నిలిచి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. గ్రామగ్రామాల్లో వై.ఎస్.ఆర్. విగ్రహాలను ఏర్పాటు చేసి, కరోనా విపత్తు సమయంలోను జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషదాయకమని మంత్రి చెప్పారు. నీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, పింఛన్లు, ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేశారని ఆయన గుర్తుచేశారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు నడుస్తూ మిగిలిన సంక్షేమ కార్యక్రమాలు జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు.

జననేతగా ప్రజల హృదయాల్లో నిలిచిన వై.ఎస్.ఆర్ సేవలు మరువలేనివని ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఆయన ఆశయాలు కొనసాగించడానికి ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. 108, 104 అత్యవసర సేవలు, ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేయడం అభినందనీయమన్నారు.

వై.ఎస్.ఆర్. జయంతి కార్యక్రమాన్ని ప్రతి ఏటా రైతు దినోత్సవంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ శ్రీ పోల భాస్కర్ చెప్పారు. వ్యవసాయ రంగంలో రైతులకు దిశానిర్థేశం చేయడానికి రైతు భరోసా కేంద్రాలను అమలు చేయడం సంతోషదాయకమన్నారు. రైతులకోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.

పేదప్రజలకోసం అహర్నిశలు శ్రమించి ప్రజల హృదయాల్లో నిలిచిన గొప్ప వ్యక్తి వై.ఎస్.ఆర్. అని మాజి మంత్రి శిద్దా రాఘవరావు చెప్పారు. ఆయన జయంతిని రైతు దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం సంతోషమన్నారు. వై.ఎస.ఆర్. పంథాలోనే ఆయన తనయుడు ముఖ్యమంత్రిగా ప్రజలకు మేలు చేస్తున్నారని కితాబిచ్చారు.

కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

(సహాయ సంచాలకులు, సమాచార పౌర సంబంధాల శాఖ ఒంగోలు వారిచే జారీచేయడమైనది.)